గ్రీవెన్స్‌లో అర్జీలు స్వీకరించిన రెవిన్యూ మంత్రి

శ్రీకాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 8 : తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో రెవిన్యూ మంత్రి నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో మంగళవారం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి నియోజకవర్గం లోని పలు సమస్యలు పరిష్కరించాలని అర్జీ ఇచ్చారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రేణిగుంట గ్రామంలో వేసవికాలంలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని, స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, రాజీవ్ నగర్ కాలనీలో జరిగిన భూకబ్జాలపై విచారణ జరిపించి పేదలకు పట్టాలు ఇప్పించాలని విన్నవించామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రెవిన్యూ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ లకు అర్జీలు సమర్పించామన్నారు. అనంతరం ఏప్రిల్ 15వ తారీకున శ్రీకాళహస్తిలో నిర్వహించే జాబ్ మేళా పోస్టర్‌ను కలెక్టర్ వెంకటేశ్వర్లు, రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావులతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు.

పెన్ పవర్
వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా

వచ్చే విద్యా సంవత్సరానికి తొండూరు ఎంజేపీ కళాశాల పూర్తి

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

పులివెందుల పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 8 : వచ్చే విద్యా సంవత్సరం నాటికి అసంపూర్తిగా నిలిచిపోయిన తొండూరు ఎంజేపీ స్కూల్, బాలికల జూనియర్ కళాశాల పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. జిల్లా కలెక్టర్ చెరుకూరు శ్రీధర్, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, పులివెందుల టీడీపీ నియోజక వర్గ ఇన్చార్జి బీటెక్ రవితో కలిసి తొండూరు ఎంజేపీ స్కూల్, బాలికల జూనియర్ కళాశాలను మంత్రి సవిత మంగళవారం పరిశీలించారు. ప్రతి భవనం, ఇతర గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎంతమేర పనులు జరిగాయి... నిధులు ఏ మేరకు అవసరమో కలెక్టర్ చెరుకూరు శ్రీధర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు. రాష్ట్రంలో గురుకుల విద్యకు అన్న ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారన్నారు. కార్పొరేట్ కు ధీటుగా బీసీ విద్యార్థులకు విద్య అందించాలనే లక్ష్యంతో ఎంజేపీ స్కూళ్ల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. 2014-19 మధ్య కాలంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా, 65 ఎంజేపీ స్కూళ్లను సీఎం చంద్రబాబునాయుడు మంజూరు చేశారన్నారు. ఆనాడు మంజూరు స్కూళ్లల్లో తొండూరు ఎంజేపీ కళాశాల ఒకటన్నారు. వెయ్యి మంది విద్యార్థులు విద్య అభ్యసించేలా విశాల ప్రాంగణంలో స్కూల్, కళాశాల నిర్మాణం చేపట్టామన్నారు. 2019 తరవాత వచ్చిన జగన్ పట్టించుకోకపోవడంతో, తొండూరు ఎంజేపీ కళాశాల అసంపూర్తిగా నిలిచిపోయిందన్నారు. ఇదే విషయమై అసెంబ్లీ సమావేశాల్లోనూ చర్చించామన్నారు.

రూ.10 కోట్లు మంజూరుకు కృషి :

బీసీ విద్యార్థులను గాలికొదిలేసిన జగన్ నా బీసీలు...అంటూ వెనుబడిన తరగతుల ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చిన జగన్, వారిని పట్టించుకోవడం మానేశాడని మంత్రి సవిత మండిపడ్డారు. చివరికి బీసీ విద్యార్థులను, వారి చదువులను సైతం గాలికొదిలేశారన్నారు. 2014-19లో టీడీపీ ప్రభుత్వం మంజూరు చేసిన ఎంజేపీ స్కూళ్లు నిర్మాణ పనులు పూర్తి చేయకుండా పట్టించుకోలేదన్నారు. సొంత నియోజక వర్గంలోని తొండూరు ఎంజేపీ కళాశాల నిర్మాణం కూడా పూర్తి చేయకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందాలి

ఆర్థిక స్వావలంబన కోసం బ్యాంకులు కీలక పాత్ర పోషించాలి - ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

ధర్మవరం, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 08 : ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం లో ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పిఎంఇజిపి, పీఎం విశ్వకర్మ, ముద్రా లోన్లు, బీసీ కార్పొరేషన్ లోన్లు తదితర సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో డిఐసి జనరల్ మేనేజర్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ, అన్ని సామాజిక వర్గాల వ్యక్తులకు ఆర్థిక స్వావలంబన కల్పించడంలో బ్యాంకులు మరింత చురుకైన పాత్రను పోషించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు కేవలం కాగితాల్లో కాకుండా, అర్హులైన లబ్ధిదారులకు సమయానికి అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. బ్యాంకులు వేగంగా లోన్ ప్రాసెసింగ్ చేయాలి, అవసరమైన మార్గదర్శకాలను లబ్ధిదారులకు అందించాలనీ, స్వయం ఉపాధికి తోడ్పడే పథకాలను మరింత ప్రజల వద్దకు తీసుకెళ్లే ప్రయత్నం చేయాలని సూచించారు. ముఖ్యంగా యువత, మహిళలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు ఈ పథకాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. డిఐసి, బ్యాంకులు మరియు ఇతర శాఖల సమన్వయంతో పథకాల అమలులో వేగం పెరుగుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఐసి జనరల్ మేనేజర్, ధర్మవరం నియోజకవర్గంలోని అన్ని బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

'హంద్రీనీవా' కాలువ పూర్తితోనే..

రాయలసీమ రతనాల సీమ

- ఇదే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- జూన్ 10కల్లా పూర్తి చేసేందుకు శరవేగంగా పనులు : మంత్రి నిమ్మల

పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 8 : 2024 జూన్‌లో ప్రమాణస్వీకారం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంవత్సరం తిరక్కుండానే హంద్రీనీవా పనులు పూర్తి చేయాలనుకోవడం రాయల సీమ పట్ల అనుకున్న చిత్తశుద్ధికి నిదర్శనమని మంత్రి నిమ్మల అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హంద్రీనీవాకు సంబంధించి ప్రధాన కాలువ, అనుబంధ కాలువలు కలిపి 700 కిలోమీటర్ల పొడవున 9 నెలల కాలంలో పనులు శరవేగంగా పూర్తి చేస్తుండటం సరికొత్త రికార్డ్ . వైసిపి ప్రభుత్వం 20 20 జూన్ నాటికి హంద్రీనీవా పూర్తి చేస్తామని వర్క్ ఆర్డర్లు ఇచ్చి, టెండర్లు పిలిచి, ప్రగల్భాలు పలికి తట్ట మట్టి కూడా తీయలేదు. హంద్రీనీవా కాలువకు సంబంధించి చంద్రబాబు హయాంలో ఏర్పాటుచేసిన 3850 సామర్థ్యం ఉన్న మోటార్లను కూడా వైకాపా ప్రభుత్వం వాడుకోలేక పోయింది. కనీసం కరెంట్ బిల్లులు కూడా కట్టకుండా చేతులెత్తేసిన జగన్ ప్రభుత్వం. రాష్ట్ర చరిత్రలో రాయలసీమకు ఏ ముఖ్యమంత్రి చేయని ద్రోహం, అన్యాయం జగన్మోహన్ రెడ్డి చేశాడని మంత్రి రామానాయుడు ఎద్దేవా చేశారు. గత టిడిపి పాలన, గడచిన ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో రాయలసీమకు సంబంధించి

బడ్జెట్ కేటాయింపుల గణాంకాలను మంత్రి రామానాయుడు తులనాత్మకంగా వివరించి రాయలసీమకు జగన్ చేసిన అన్యాయాన్ని ఎండగట్టారు. అందువల్ల చేతల ప్రభుత్వానికి, చేతకాని ప్రభుత్వానికి ఉన్న మధ్య వ్యత్యాసాన్ని ప్రజలు అర్థం చేసుకొని వైకాపా నేతల తప్పుడు మాటలు వినవద్దు. విమర్శలు పట్టించుకోవద్దు అంటూ నిమ్మల రాయలసీమ ప్రజలకు హితవు పలికారు. రాయలసీమలోని ప్రతి ఎకరాకు నీరు ఇచ్చి కరవు రహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని మోదీల నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి మీ సంపూర్ణ మద్దతు ప్రకటించాలని నిమ్మల పిలుపునిచ్చారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన మంత్రి సత్య కుమార్ యాదవ్

ధర్మవరం పెన్ పవర్ ఏప్రిల్ 08 : ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాల యంలో నేడు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు ముఖ్య మంత్రి రిలీఫ్ ఫండ్ కింద అనా రోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో మొత్తం 20 మంది లబ్ధిదారు లకు రూ. 18,81,558/- విలువైన చెక్కులను అందజేశారు. ఈ సంద ర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ, పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడమే ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యం. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంలో ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి సకాలంలో వైద్యం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది, అని పేర్కొన్నారు. ఆరోగ్యానికి సంబంధించి అత్యవసర అవసరాల సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మేలు చేస్తుందనీ, ఈరోజు ఒక్క ధర్మవరం నియోజకవర్గంలోనే దాదాపు 19 లక్షల రూపాయల మేర సహాయం అందించగలిగినందుకు సంతోషంగా ఉందని తెలిపారు. ధర్మవరం నియోజకవర్గ ప్రజల తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

నియోజకవర్గాల వారీగా స్వల్ప, దీర్ఘకాలిక

కార్యాచరణ ప్రణాళికలు రూపొందించండి : కలెక్టర్

చిత్తూరు, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 08 : స్వర్ణాంధ్ర-2047 విజన్‌లో భాగంగా జిల్లా సర్వతోముఖాభివృద్ధికి నియోజకవర్గాల వారీగా స్వల్ప మరియు దీర్ఘ కాలిక కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరంలో 2024 నుండి 2028-29 వరకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయడం పై నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో జిల్లా కలెక్టర్ జెసి జి.విద్యాదరి, డిఎఫ్ఓ భరణిలతో కలసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర-2047 విజన్‌లో సాధనకు చేపట్టవలసిన అంశాల పై కార్యాచరణను ప్రకటించడం జరిగిందని, ఇందులో భాగంగా నియోజకవర్గ స్థాయిలో కార్యాచరణ ప్రణాళికలను నియోజకవర్గ ప్రత్యేక అధికారులు తయారు చేసి మే 31 లోపు సమర్పించాలని, కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయడంలో ప్రత్యేక అధికారులకు మండల స్థాయి అధికారులు మరియు సచివాలయ సిబ్బంది సహకారం అందించాలని ఆదేశించారు. నియోజకవర్గంలో చేపట్టవలసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలతో కూడిన డాక్యుమెంట్‌ను తయారు చేసుకుని అందుకు అనుగుణంగా లక్ష్యాలను నిర్దేశించుకుని పని చేయాలన్నారు. విద్య, వైద్య, పారిశ్రామిక, వ్యవసాయ, ఉద్యాన, నైపుణ్యాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన మొదలగు రంగాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసే సమయంలో మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుని డాక్యుమెంట్ రూపంలో తయారు చేసి పంపాలని సూచించారు. కొన్ని నియోజకవర్గాలలో విద్యా రంగానికి సంబంధించి డిగ్రీ కళాశాలలు, కెజివిబి, పాఠశాలలో అదనపు గదుల ఏర్పాటు అవసరమగుచున్నదని, వైద్య రంగానికి సంబంధించి వంద పడకల ఆసుపత్రుల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన, అంగన్వాడీ భవనాల మరమ్మత్తులు, అదనపు భవనాల నిర్మాణం, తాగునీటి ఏర్పాటు, పరిశ్రమల ఏర్పాటు, ఉద్యాన శాఖలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ, డ్రిప్ ల మంజూరు, యువతకు ఉపాధి కల్పన లాంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలను తయారు చేయాలన్నారు. నియోజకవర్గ స్థాయిలో ప్రస్తుత పరిస్థితులు, అవసరమైన అంశాలను జిల్లా స్థాయిలో తయారు చేసిన ఫార్మెట్ లో వివరంగా పూరించి పంపాలన్నారు. స్వల్ప మరియు దీర్ఘకాలిక ప్రణాళికలను తయారు చేసి పంపాలని, సాధ్యమైనంత వరకు జిల్లా స్థాయిలో లక్ష్యాలను సాధించడానికి మంజూరు ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందని, రాష్ట్ర స్థాయిలో పరిష్కరించే అంశాలను ఉన్నత అధికారులకు పంపడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి సిపిఓ సాంబశివా రెడ్డి, జెడ్పి సిఈఓ రవికుమార్ నాయుడు, పిఆర్, ఆర్ డబ్ల్యూ ఎస్ఎస్ఈలు చంద్రశేఖర్ రెడ్డి, విజయకుమార్, డిఆర్డిఏ, డ్వామా, హౌసింగ్, ఐసిడిఎస్ పిడి లు శ్రీదేవి, రవికుమార్, గోపాల్ నాయక్, వెంకటేశ్వరి, జిల్లా వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, పట్టుపరిశ్రమ శాఖల అధికారులు మురళీకృష్ణ, మధుసూదన్ రెడ్డి, ఆరిఫ్, శోభారాణి, డిఎం అండ్ హెచ్ఓ డా.సుధారాణి, జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ అధికారి చెన్నయ్య, ఏపిఎంఐపి పిడి బాలసుబ్రమణ్యం, ఎల్‌డిఎం హరీష్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పైప్‌డ్ న్యాచురల్ గ్యాస్ అమలు త్వరితగతిన జరిగేందుకు

సంబంధిత అధికారులు కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్

తిరుపతి, పెన్ పవర్ ఏప్రిల్ 8 : జిల్లాలో పిఎన్‌జీ (పైప్‌డ్ న్యాచురల్ గ్యాస్) అమలు త్వరితగతిన జరిగేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫెరెన్స్ హాలు నందు AG&P, పరిశ్రమల ప్రతినిధులతో PNG పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "పనివారికీ, ప్రజలకీ సురక్షిత వాతావరణాన్ని అందించడంలో, అలాగే పరిశ్రమల దీర్ఘకాలిక ప్రయోజనాలను రక్షించడం మన బాధ్యత అన్నారు. తద్వారా జిల్లాలో పిఎన్‌జీ (పైప్‌డ్ న్యాచురల్ గ్యాస్) అమలు త్వరితగతిన జరగాలని ఆదేశించారు. జనవరి 12, 2025న తిరుపతిలో PNG వ్యవస్థను ముఖ్యమంత్రి ప్రారంభించారని ఈ సందర్భంగా తెలిపారు. AG&P అధికారులను PNG సేవల గురించి వివరంగా అడిగి తెలుసుకొని ప్రభుత్వ పరంగా కావలసిన అనుమతులను ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. AG&P వారు PNG సరఫరా నెట్‌వర్క్ గురించి ఈ సమావేషానికి హాజరైన పారిశ్రామికవేత్తలకు తిరుపతి మరియు నెల్లూరు జిల్లాల్లో ఇప్పటికే PNG వారు ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను, PNG యొక్క భద్రతా ప్రమాణాలు మరియు ఖర్చు-పరమైన ప్రయోజనాలు గురించి వివరించారు. పరిశ్రమల ప్రాంగణాల్లో సందర్శనలు చేసి, అవసరమైన మార్పులు, అంచనాలు, వాణిజ్య అంగీకారాలపై చర్చిస్తామని హామీ ఇచ్చారు. డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ తెలిపినట్టు, ప్లాన్ ఆమోదాన్ని వారం రోజుల్లో డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వారు జారీ చేస్తారని, ఎటువంటి ప్రత్యేక అనుమతులు అవసరం లేదని తెలిపారు. AG&P బృందం పరిశ్రమలతో చర్చలు కొనసాగించాలని, ఈ ప్రాజక్ట్ ను జిల్లాలో పూర్తిస్థాయిలో సమర్థవంతంగా అమలుపరచడానికి ప్రభుత్వ పరంగా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, AG&P బృందం, పరిశ్రమల ప్రతినిధులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

2025-26 మొదటి త్రై మాసానికి ఎంజిఎన్ఆర్‌జిఎస్ కింద 5 ప్రాధాన్యత పనులు

కూలీలకు పని కల్పించి గ్రామంలోని సహజ వనరులను అభివృద్ధి చేయడమే ముఖ్య లక్ష్యం : జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్

తిరుపతి, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 08 : మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలునందు జరిగిన జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రై మాసానికి సంబందించి ఎం జి ఎన్ ఆర్ జి ఎస్ కింద 5 ప్రాధాన్యత పనులను ఏప్రిల్,మే మరియు జూన్ నెలలో కూలీలకు పని కల్పించి గ్రామంలోని సహజ వనరులను అభివృద్ధి చేయడమే ముఖ్య లక్ష్యం అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రధానంగా ఫారం పాండ్ల నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణం. ఎస్ సి, ఎస్ టి హ్యాబిటేషన్స్ లో వంద శాతం సిసి రోడ్ల నిర్మాణానికి చర్యలు అలాగే ఎస్సీ ఎస్టీ గ్రామాల్లో స్మశాన వాటిక లేని చోట స్థలమును గుర్తించి తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే జిల్లాలో ఈ వేసవిలో పశువులకు 1684 నీటి తొట్టి లను నిర్మించి పశువుల దాహం తీర్చడం జరుగుతుంది అన్నారు. ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసి భూగర్భ నీటి మట్టం పెంపుకు చర్యల నిమిత్తం రైతులకు వారి పొలంలో ఇంకుడు గుంటలను తోవ్వడం జరుగుతుందని తెలిపారు. చెరువులను, కుంటలను 2000 పైగా పూడిక తీసి అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. 1800 పైగా చెరువులకు వచ్చే కాలువలను అలాగే పొలాలకు వెళ్లే కాలువలను పూడిక తీసి రాబోవు వ్యవసాయానికి అనుకూలంగా మార్చడం జరుగుతుందని తెలిపారు. కూలీలకు ప్రతి దినం 300 రూపాయలకు తక్కువ లేకుండా వేతనం పొందేలా వారికి సమయం, స్థలాన్ని మార్కింగ్ చేసి పని కల్పించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామములో పని కల్పించాలని అడిగిన ప్రతి ఒక్కరికి పని కల్పించవలసిన బాధ్యత మనదే అని అన్నారు. ముఖ్యంగా ఈ వేసవిలో సుమారుగా లక్ష మందికి పైగా ఉపాధి హామీ కింద పని కల్పించాలని ఆదేశించారు. ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఎస్‌సి, ఎస్‌టి గ్రామాలలోకి వెళ్లి ప్రజలకు ఈ నరేగా పనులపై సదస్సులు ఏర్పాటు చేసి పూర్తిగా అవగాహనా కల్పించి పని కల్పించాలని తెలిపారు. ఏపిఓలు, ఏపిడిలు, ఈసిలు విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, మండల స్థాయిలో ఎమ్‌పిడిఓలు, ఏపిఓలు, ఏపిడిలు, ఈసిలు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ ఫజులుల్లాను
సన్మానించిన ఆర్యవైశ్య సంఘం నేతలు

నాయుడుపేట, పెన్ పవర్ ప్రతినిధి, ఏప్రిల్ 8 : తిరుపతి రూరల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గూడూరు కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం నేతలు నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా ను ఘనంగా సన్మానించారు. నాయుడుపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహ ప్రాంగణాన్ని పునరుద్ధరించాలని ఇటీవల ఆర్యవైశ్య సంఘం నేతలు కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ నేపథ్యంలో కమిషనర్ మంగళవారం మున్సిపల్ అధికారులతో చర్చించారు. శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహ ప్రాంగణాన్ని పునరుద్ధరించేందుకు నిధులు కేటాయించి, పనులు ప్రారంభించాలని సూచించారు. దీనితో తిరుపతి రూరల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గూడూరు కిషోర్ కుమార్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు, పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు మున్సిపల్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శాలువాలు కప్పి సన్మానించారు.

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామిను దర్శించుకున్న
దక్షిణ మధ్య రైల్వే ఐసి అరోమాసింగ్ ఠాగూర్

కాణిపాకం/ పెన్ పవర్/ ఏప్రిల్ 08 : శ్రీ స్వామివారి దర్శించుకున్న దక్షిణ మధ్య రైల్వే ఐజి అరోమాసింగ్ ఠాగూర్, IRPFS స్వామి వారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ IRPFS గుంతకల్ DSC, సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, కాణిపాకం ఎస్.ఐ ధరణిధర తదితరులు ఉన్నారు.

భూ సమస్యలు తక్షణమే పరిష్కరిస్తా
- తాహసిల్దార్ మధుసూదన్ రావు

శ్రీ కాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 8 : నియోజకవర్గ శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు తొట్టంబేడు మండల రెవెన్యూ కార్యాలయంలో జరిగిన సమస్యల పరిష్కార వేదికలో మండల రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు, మండల అభివృద్ధి అధికారి సురేంద్రనాథ్, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ భూ సమస్యలను తక్షణమే పరిష్కరిస్తారని మండల ప్రజలు ఈ రెవెన్యూ పరిష్కార సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, మండల అధ్యక్షుడు గాలి, మురళి నాయుడు మాట్లాడుతూ మండలంలో భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలని, అక్రమంగా తరలిస్తున్న గ్రావెల్ మాఫియా, ఇసుక మాఫియా లను అడ్డుకోవాలని, గ్రామాల్లో మంచినీటి సమస్యల ను తీర్చాలని అధికారులను కోరారు. అధికారులు స్పందిస్తూ సమస్యలపై త్వరగా స్పందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్జీదారుని భూమి విషయమై సమగ్రంగా జిల్లా కలెక్టర్ పరిశీలన
ఆత్మకూరు పరిధిలో పిజిఆర్ఎస్ అర్జీని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

అనంతపురం, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 08 : క్షేత్రస్థాయిలో రెవెన్యూ సదస్సులలో ఇచ్చిన (పీజీఆర్ఎస్) అర్జీని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తనిఖీ చేశారు. మంగళవారం సాయంత్రం ఆత్మకూరు మండల కేంద్రం పరిధిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)ల్ వచ్చిన అర్జీని జిల్లా కలెక్టర్ పరిశీలించి, అర్జీదారుల పిటిషన్‌పై సమగ్రంగా పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మానాయక్, మండల సర్వేయర్ మధుర, వీఆర్వో మల్లికార్జున, ఆర్ఐ నాగభూషణం, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

ఏపీడబ్ల్యూజేఎస్ వ్యవస్థాపకులు రామకృష్ణ తిరుపతి కార్యాలయం సందర్శన

తిరుపతి/పెన్ పవర్/ఏప్రిల్ 08 : ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ సమైక్య వ్యవస్థాపకులు రామ కృష్ణ తిరుపతి మంగళం ఏపీడబ్ల్యూజేఎస్ కార్యాలయం ను సందర్శించారు. అందులో భాగంగా జర్నలిస్టుల సమస్యల గురించి సుదీర్ఘంగా చర్చించారు, ముఖ్యంగా చిన్న పేపర్లు పెద్ద పేపరులు తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని, ప్రతి ఒక్క జర్నలిస్టుకి ఇంటి పట్టాలు తోపాటు ఇల్లు కూడా కట్టి ఇవ్వాలని,హెల్త్ కార్డులు ఇవ్వాలని, 50 ఏళ్లు నిండిన ప్రతి సీనియర్ జర్నలిస్టులకు ప్రతినెల గౌరవ వేతనం కింద 5000 రూపాయలు ఇవ్వాలని ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎస్ వ్యవస్థాపకులు రామకృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు రామారావు, మీడియా ఇంచార్జ్ కల్లూరి హేమాద్రి, గౌరవ అధ్యక్షులు హరిబాబు, జిల్లా ఇంచార్జ్ లోకేష్, ముని చంద్రారెడ్డి తదితర మీడియా మిత్రులు పాల్గొన్నారు.

యాక్సెస్ హెల్త్ కేర్, చెన్నై వారి సేవలు స్ఫూర్తిదాయకం
- జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్

కడప పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 8 : సభాభవనము, కొత్త కలెక్టర్ కార్యాలయము, కడప నందు జిల్లాలోని విభిన్న ప్రతిభావంతుల కోసం ప్రత్యేకంగా నిర్వహించబడిన 'కృత్రిమ కాళ్ళు పంపిణీ' కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయబడింది. మార్చి 6, 7 తేదీలలో 219 మంది కాలు కోల్పోయిన విభిన్న ప్రతిభావంతులకు కాలు కొలతలు తీసుకోవడం, వారందరికీ ఈ రోజు అనగా ఏప్రిల్ 8 వ తేదీన ACCESS HEALTHCARE & FREEDOM TRUST CHENNAI స్పాన్సర్స్ తోడ్పాటుతో ఆధునిక కృత్రిమకాలు ఒక్కొక్కటి 51000 రూపాయలతో మొత్తం సుమారు 67 లక్షల రూపాయల విలువ చేసే ఆధునిక కృత్రిమ కాళ్ళు అమర్చడం , ఇంత తక్కువ రోజులలో లో ఈ కార్యక్రమం అద్భుతంగా పూర్తి చేయడం జరిగింది. ముఖ్య అతిథులు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి అదితి సింగ్ మాట్లాడుతూ, 'ఈ సేవా కార్యక్రమం నిరాడంబరంగా ఎంతో ప్రభావవంతంగా జరగడం హర్షణీయాంశం. వీరి సహకారంతో భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు జరగాలి' అని అన్నారు. Trust Founder డాక్టర్ సుందర్ గారు మాట్లాడుతూ, 'FREEDOM TRUST తరపున ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగంగా ఉండటం గర్వంగా ఉంది. మేము మరిన్ని సహాయ కార్యక్రమాలకు సిద్ధంగా ఉన్నాం' అని తెలిపారు. Access Health Care ప్రతినిధి ఇలవేందన్ మాట్లాడుతూ ఈ రోజు వై ఎస్ ఆర్ జిల్లాలో వికలాంగుల కొరకు స్పాన్సర్ చేయడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. ట్రస్ట్ మెంబర్ సుదర్శర్ రెడ్డి మాట్లాడుతూ స్పాన్సర్ చేసిన Access Health Care సంస్థ వారిని, జిల్లా కలెక్టర్ వారి సహకారాన్ని మరియు విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు RV క్రిష్ణ కిషోర్, వారి సిబ్బంది సేవలను ప్రశంసించారు. సహాయ పరికరాలు పొందిన విభిన్న ప్రతిభావంతులు వారి జీవితంలో ముందుకు వెళ్లేందుకు స్ఫూర్తిని పొందామని ఆశాభావం వ్యక్తం చేశారు.

మధ్యతరగతి వ్యాపారులకు అండగా నిలుస్తున్న ముద్ర లోన్ పథకం
తిరుపతి జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు డా.చంద్రప్ప

శ్రీకాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 8 : కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన ముద్ర లోన్ పథకంతో దేశంలో అనేక మంది లబ్ధి పొందారని బీజేపీ నేత డా. చంద్రప్ప పేర్కొన్నారు. ముద్ర లోన్ ను ప్రారంభించి 10 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి అయిన సందర్భంగా డా.చంద్రప్ప మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా ఎదిగేందుకు సరియైన ప్రణాళిక ఉన్నప్పటికీ ఆర్థికంగా బలహీనంగా ఉండడంతో పేదవారు వారి లక్ష్యాలను చేరుకోలేకపోతున్నారని, అటువంటి వారిని దృష్టిలో పెట్టుకోని నరేంద్రమోదీ ప్రభుత్వం ముద్ర లోన్ పథకానికి శ్రీకారం చుట్టిందని ఆయన కొనియాడారు . ఈ పథకం ప్రారంభమైనప్పటి నుండి 2024మార్చి నాటికే దాదాపు 37.76 కోట్ల లోన్లను మంజూరు చేయబడ్డాయనే విషయాన్ని డా. చంద్రప్ప గుర్తు చేశారు. అయితే అధికారిక లెక్కల ప్రకారం ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు రూ. 20.43 లక్షల కోట్ల రుణాలను పొందారని ఆయన తెలిపారు. ముద్రా యోజన స్కీం విజయవంతంగా 10 సంవత్సరాలు పూర్తి చేసుకుందని ఆయన వివరించారు. గతంలో ఈ పథకం ద్వారా రూ.10 లక్షల వరకే రుణం పొందేవారని, కానీ 2024 బడ్జెట్‌లో ఈ పథకం కింద రుణ పరిమితిని 20 లక్షల వరకు పెంచారని ఆయన అన్నారు. మధ్య తరగతి వ్యాపారులకు ఈ ముద్ర లోన్ పథకం భరోసాగా నిలుస్తుందనిమధ్య తరగతి వ్యాపారులకు ఈ ముద్ర లోన్ పథకం భరోసాగా నిలుస్తుందని, ఎస్సీ, ఎస్టీ, బీసీలే 50 శాతానికి పైగా ఈ ముద్ర లోన్ తో ప్రయోజనం పొందారని, ఇందులో 70 శాతానికి పైగా మహిళలు లబ్ధి పొందారని డా. చంద్రప్ప స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కండ్రిగ ఉమా, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఉమా సింగ్, పోలింగ్ బూత్ అధ్యక్షులు అరుణ, ప్రియాంక పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సెక్రటరీ కార్తికేయ మిశ్రాకు సాదర వీడ్కోలు

రేణిగుంట, పెన్ పవర్ ఏప్రిల్ 08 : రెండు రోజుల తిరుపతి జిల్లా పర్యటన ముగించుకుని ఆదివారం ఉదయం తిరుగుపయనమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సెక్రటరీ కార్తికేయ మిశ్రాకి రేణిగుంట విమానాశ్రయం నందు సాదర వీడ్కోలు పలికిన తిరుపతి జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఎస్, కాళహస్తి ఆర్.డి.ఓ. భాను ప్రకాష్ రెడ్డి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సెక్రటరీకి జిల్లా కలెక్టర్ ఎంతో ప్రసిద్ధి గాంచిన ఏర్పేడు మండలం మాధవమాల ఉడ్ కార్వింగ్ ఆర్టిజాన్ క్లస్టర్ నందు తయారు చేయబడిన శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమ జ్ఞాపికను, అలాగే శ్రీకాళహస్తి కలంకారి క్లస్టర్ నందు తయారు చేయబడిన కలంకారి క్యాన్వాస్‌ను అందించారు.

ఉత్తమ హ్యాండీ క్రాఫ్ట్ ఉడ్ కార్వింగ్ అవార్డ్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రపంచ పర్యాటక దినోత్సవం - 2024 సందర్భంగా తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం మాధవమాల హ్యాండీ క్రాఫ్ట్ ఉడ్ కార్వింగ్ ఎంపిక కాబడి ఆం.ప్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు పొందడం జరిగిందని, అలాగే జిల్లాలోని శ్రీకాళహస్తి కలంకారి క్లస్టర్ వాటి ప్రాశస్త్యాన్ని కలెక్టర్ వివరించారు.

పులిహోర ఆహారం తిని అంగన్వాడీలో ఐదుగురు చిన్నారులు అస్వస్థత
ఆసుపత్రికి తరలింపు

పెళ్లకూరు :పెన్ పవర్ ప్రతినిధి ఏప్రిల్ 8 : తిరుపతి జిల్లా, పెళ్లకూరు మండల పరిధిలో ఉన్న కానూరు దళిత వాడలోని అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు వడ్డించిన ఆహారం వికటించి ఐదుగురు చిన్నారులు అస్వస్థతకు గురైన సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. వివరాల మేరకు కానూరు అంగన్వాడి కేంద్రానికి యధావిధిగ 18 మంది పిల్లలు హాజరయ్యారు. ఈరోజు మెనూ ప్రకారం పులిహోర అన్నం వడ్డించారు. భుజించిన విద్యార్థులలో ఐదుగురు చిన్నారులకు మూడు గంటల వ్యవధి తరువాత వారి ఇళ్ల వద్దనే తీవ్రంగా వాంతులు చేసుకుంటూ ఇంటి వద్దనే అస్వస్థతకు గురయ్యారు. ఇది గమనించిన తల్లిదండ్రులు హుటా హుటిన పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు గ్రామానికి చేరుకుని చిన్నారులను నాయుడుపేట సామాజిక వైద్యశాలలో చికిత్స అందిస్తున్నారు. అస్వస్థత గురైన విద్యార్థులలో గురవయ్య(4) గురు వర్షిని (3) నాని(5) జోత్స్న(4) జస్వంత్ (3) అను చిన్నారులకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. వీరు అస్వస్థతకు గురి కావడానికి అంగన్వాడి కేంద్రంలో వడ్డించిన పులిహోర ఆహార పదార్థమే కారణమని తల్లిదండ్రులు వాదనగా ఉంది.

ఈ సమాచారం తెలుసుకున్న వెంటనే సూపర్వైజర్ శ్రీదేవి ఆసుపత్రి వద్దకు చేరుకుని కేంద్రంలో జరిగిన వివరాలను సేకరించారు. తల్లిదండ్రులు మాత్రం అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు వడ్డించే ఆహార పదార్థాల్లో నాణ్యత లోపాలు ఉన్నట్లు కూడా అధికారుల దృష్టికి తీస్తున్నారు. పిల్లల ఆరోగ్య విషయంలో ఏవైనా అవాంఛనీయ పరిస్థితులకు దారి చేస్తే అంగన్వాడి కేంద్ర నిర్వాహకురాలు బాధ్యత వహించాల్సి ఉంటుందని అంటున్నారు. పిల్లలకు వడ్డించిన ఆహార పదార్థంలో లోపాలను పరిశీలించాలన్న ఆనవాళ్లు లేకుండా చేసేసారు. నిబంధనల ప్రకారం పిల్లలకు వడ్డించే ఆహార పదార్థాలను పని వేళల్లోనే కేంద్రంలో అప్పటికప్పుడే తయారు చేసి వడ్డించాలి. కొందరు అలా చేయకుండా రాత్రి వేళల్లో పులిహోర తయారుచేసి నిల్వమించిన ఆహార పదార్థాలను మరుసటి రోజు వడ్డించడంతో పలు అనారోగ్య సమస్యలు కూడా ఎదురయ్యే పరిస్థితి ఉంది. ఏది ఏమైనా చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరిచి, సరియైన వైద్య సేవలు ఆరోగ్యవంతులుగా అధికారులు చర్యలు తీసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మండల ప్రజానీకం అభిప్రాయపడుతున్నారు. పెళ్లకూరు ఎస్సై నాగరాజు తక్షణం స్పందించి చిన్నారులను వైద్యం కొరకు హుటాహుటిన సహాయక చర్యలు చేపట్టారు.

సెగతో గ్యాస్ సిలిండర్ల ధరలు..
నేటి నుంచి అమల్లోకి...

పెన్ పవర్, రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 8 : పెరిగిన గ్యాస్ ధరలు.. నేటి నుంచి అమల్లోకి దేశ వ్యాప్తంగా వంట గ్యాస్ ధరలు పెరిగాయి. ఎల్‌పిజి సిలిండర్‌పై రూ.50 పెరిగింది. ఉజ్వల పథకం సిలిండర్లపై కూడా రూ.50 పెరిగింది. మంగళవారం నుంచే కొత్త ధరలు అమల్లోకి వచ్చాయి. ఉజ్వల పథకం సిలిండర్ ధర రూ.503 నుంచి రూ.533కు చేరింది. ఏపీలో రూ.825గా ఉన్న సిలిండర్ ధర రూ.875, టిజిలో రూ.855గా ఉన్న ధర రూ.905కు చేరింది. సిలిండర్ కోసం నిన్నటి వరకూ ఆన్లైన్లో చెల్లింపులు చేసినా డెలివరీ ఇవాళ వస్తే మిగతా రూ.50 కూడా చెల్లించాలి.

నేటి నుంచి ఎన్టీఆర్ వైద్య సేవలు పునఃప్రారంభం
- ఏపీలో ఎన్టీఆర్ వైద్య సేవలు (ఆరోగ్య శ్రీ సేవలు) యథాతథంగా కొనసాగనున్నాయి

అమరావతి, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 8 : బకాయిలు రూ. 500 కోట్ల తక్షణం విడుదలకు ఏపీ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. దాంతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్, నెట్‌వర్క్ హాస్పిటల్స్ సమ్మె విరమించాయి. ఎన్టీఆర్ వైద్య సేవలు మంగళవారం నుంచి ఏ ఆటంకం లేకుండా కొనసాగుతాయని పేద ప్రజలకు శుభవార్త చెప్పారు. ఆశా కార్యవర్గం సోమవారం నాడు రాష్ట్ర ప్రభుత్వంతో జరిపిన చర్చలు సఫలం అయ్యాయి. దాంతో సమ్మె విరమిస్తున్నట్లు ఆషా టీం ప్రకటించింది. డా. ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ నుంచి హాస్పిటల్ ఎంపానెల్, నెట్వర్క్ హాస్పిటల్ బిల్లులు చేయిస్తామని, జరిమానాలు విధించకుండా, తనిఖీలు లేకుండా చూస్తామని కొంతమంది ఆగంతుకులు అధికారుల పేర్లు చెప్పుకొని హాస్పిటల్స్ వారిని సంప్రదిస్తున్నారు. దీనిపై డా. ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ వారు పోలీసులకి ఫిర్యాదు చేశాం. హాస్పిటల్ యజమాన్యము ఇలాంటి ఫేక్ కాల్స్ వస్తే ఈ క్రింది హెల్ప్ లైన్ నెంబర్ కు సమాచారం ఇవ్వవలసినదిగా డా. ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ ముఖ్య కార్య నిర్వహణాధికారి కోరారు. హెల్ప్ లైన్ నెంబర్: 9281074745.

అడ్మిషన్లు కొరకు దరఖాస్తులు ఆహ్వానం
ఏపీ మోడల్ స్కూల్ ధర్మవరం : 7981171568...

ధర్మవరం పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 8 : ఆంధ్ర ప్రదేశ్ మోడల్ స్కూల్, ధర్మవరంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం 2025-2026 ప్రవేశం కొరకుఎంపీసీ బైపీసీ సీఈసీ ఎంఈసి (ప్రతి గ్రూపుకు 40 సీట్లు) దరఖాస్తులు ఆహ్వానం. ఆసక్తి గల విద్యార్థులు 1. ఎస్సీ ఎస్టీ రూ. 150, 2. ఓసి, బిసి రూ.200, 3.దరఖాస్తులు 17ు 03ు2025 నుంచి 22-05-2025వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చును. ఉచిత విద్య పాటు కళాశాలలో బోధనా మాధ్యమము ఆంగ్లములో ఉండును. ఈ పాఠశాలలో విద్యనభ్యసించుటకు ఎటువంటి ఫీజులు వసూలు చేయబడవు. సంబంధిత జిల్లాల్లో ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 10వ తరగతిలోని ఉత్తీర్ణతలైన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. ప్రవేశములు 10వ తరగతి మార్కుల మెరిట్ ద్వారా రిజర్వేషన్ రూల్స్ ప్రకారం ఇవ్వబడును.

రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన గొల్ల నరసింహ యాదవ్
- శుభాకాంక్షలు తెలిపిన నేతలు

శ్రీ కాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 8 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గొల్ల నరసింహ యాదవ్ తిరుపతిలోనీ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, దుశ్శాలువాతో సన్మానించి, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారు చిత్రపటాన్ని , అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన తిరుపతి పార్లమెంట్ రైతు ఉపాధ్యక్షులు తక్కలపాటి ప్రకాష్ నాయుడు, తొట్టంబేడు మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు, అత్తిరాల భాస్కర్ గౌడ్ , నీల వర్ణం యాదవ్ , షేక్ రఫీ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

వైభవంగా మూసి ఆంజనేయ స్వామి తిరునాళ్లు

పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 8 : మండలంలోని కుంచేపల్లి గ్రామం వద్ద గల మూసీ నది ఒడ్డున వేంచేసి ఉన్న ఆంజనేయ స్వామి దేవస్థానం తిరునాళ్లు సోమవారం రాత్రి వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా కుంచేపల్లి పంచాయితీ సర్పంచ్ తనయుడు రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరి కుంట్ల అనిల్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీకి చెందిన విద్యుత్ ప్రభ ఏర్పాటు చేశారు అదేవిధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుంచేపల్లి ఆధ్వర్యంలో విద్యుత్ ప్రభను ఏర్పాటు చేయడం జరిగింది.

9న ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 08 : ఈనెల 9వ తేదీన బుధవారం బెలుగుప్పలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించనున్నారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని బెలుగుప్ప మండల కేంద్రంలోని వాసవి కల్యాణ మండపం పక్కన ఉన్న స్థలంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతోపాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. బెలుగుప్ప మండల ప్రజలు ప్రత్యేక పిజిఆర్ఎస్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పి-4తోనే పేదరిక నిర్మూలన సాధ్యం

- డెహ్రాడూన్ చింతన్ శివిర్ సమావేశంలో మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 08 : పి-4తోనే పేదరిక నిర్మూలన సాధ్యమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన విజన్‌తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు కృషి చేస్తున్నట్టు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి వీరేంద్ర కుమార్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాల సాంఘిక సంక్షేమ శాఖ మంత్రులతో ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్ లో రెండు రోజుల పాటు చింతన్ శివిర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి రెండవ రోజు సమావేశంలో రాష్ట్రంలో అమలు చేస్తున్న పి - 4 పై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ ప్రజెంటేషన్ ని ఇతర రాష్ట్రాల మంత్రులు, అధికారులు ఆసక్తిగా తిలకించారు. ప్రజెంటేషన్ అనంతరం మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నాయుడు తన విజన్ తో ఏపీలో పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నారని అన్నారు. విజన్ 2047 లో భాగంగా ఉగాది నాడు పి - 4 పథకం ప్రారంభించి పేదలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టారని, సమాజంలో 10 శాతం ఉన్న ధనవంతులు 20 ఉన్న పేదల అభివృద్ధికి సహకరించాలన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు ప్రత్యేకంగా ఈగల్ వ్యవస్థ తీసుకొచ్చి ఈగల్ పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేశామని, జిల్లా ఆస్పత్రులు, మెడికల్ కాలేజీల్లో డి ఎడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేసి సమర్థవంతంగా నిర్వహిస్తున్నాం అన్నారు. దేశంలోనే పెద్ద మొత్తంలో సామాజిక భద్రత ఫించన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో వృద్ధులకు రూ. 4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేల నుంచి రూ.15 వేలు ఫించన్ అందిస్తున్నామని పేర్కొన్నారు. పంచాయతీరాజ్, మునిసిపల్ శాఖల అనుసంధానంతో పారిశుద్ధ్య నిర్వహణను మిషన్ల ద్వారా నిర్వహించేందుకు కృషి చేస్తున్నాం అని తెలిపారు. ఇళ్ల నిర్మాణం కోసం కేంద్రం పీఎంఏవై కింద ఇచ్చే దానికి అదనంగా ఎస్టీలకు రూ. 75 వేలు, ఎస్సిలకు రూ. 50 వేలు ఏపీలో కూటమి ప్రభుత్వం ఇస్తోందని,పీఎం ఆదర్శ గ్రామ యోజన కింద కేంద్ర ప్రభుత్వం గ్రామానికి ఇస్తున్న రూ. 21 లక్షల్ని రూ.75 లక్షలు పెంచాలని విజ్ఞప్తి చేశారు.

స్థానిక స్టేట్ గెస్ట్ హౌస్‌లో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకి స్వాగతం పలుకుతున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఎస్పీ విక్రాంత్ పాటిల్.

కర్నూల్ ప్రభుత్వ సర్వజన వైద్యశాల కార్డియాలజీ విభాగంలో 2డి

కర్నూలు, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 8 : కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపర్ స్పెషాలిటీ కార్డియాలజీ విభాగం లో 2డి-కలర్ డాప్లర్ ఎకో మిషన్‌ను ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్ , కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా.

సింహ వాహనంపై శ్రీ సీతారామలక్ష్మణులు



ఒంటిమిట్ట పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 8 : ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు మంగళవారం రాత్రి 7 గంటలకు శ్రీ సీతారామలక్ష్మణులు సింహ వాహనంపై భక్తులకు అభయమిచ్చారు. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీవారి దశావతారాల్లో నాలుగవది నరసింహ అవతారం కావడం సింహం గొప్పదనాన్ని తెలియజేస్తోంది. యోగశాస్త్రంలో సింహం బలానికి(వహనశక్తి), వేగానికి(శీఘ్రగమన శక్తి) ఆదర్శంగా భావిస్తారు. భక్తుడు సింహబలం అంతటి భక్తిబలం కలిగినప్పుడు భగవంతుడు అనుగ్రహిస్తాడు అని వాహనసేవలో అంతరార్థం. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ శ్రీ నటేష్ బాబు, సూపరింటెండెంట్ శ్రీ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ నవీన్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

విద్యాశాఖ మంత్రి లోకేష్‌ను కలిసిన ఎంపి మాగుంట

కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 08 : ఉండవల్లిలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర విద్యా శాఖా మంత్రి, నారా లోకేష్‌ని ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి కలిశారు. ఒంగోలు పాలమెంటు నియోజకవర్గ పరిధిలోని కనిగిరిలో నవోదయ స్కూలును ఏర్పాటు చేయవలసినదిగా కోరారు. కనిగిరి ప్రాంతం వెనుకబడిన ప్రాంతమని, అధిక శాతం ప్రజలు వ్యవసాయం, వ్యయసాయ కూలీ పనులపై ఆధారపడి కార్పోరేట్ స్కూళ్ళలో చదివించలేక ఇబ్బంది పడుచున్నారని, కనిగిరిలో నవోదయ స్కూలును ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవలసినదిగా కోరారు. అలాగే ఒంగోలులోని ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయంలో మౌలిక వసతులులేక విద్యార్థులు, ఉపాధ్యాయులు చాలా ఇబ్బందిపడుచున్నారని, అన్ని వసతుల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి నారా లోకేష్ త్వరలోనే కేంద్రంతో సంప్రదించి కనిగిరిలో నవోదయ స్కూలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని, ఒంగోలులోని ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

జిల్లా అభివృద్ధి సమీక్షా మండలి సమావేశం

కర్నూల్, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 8 : సమీక్షలో పాల్గొన్న రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయ నాగేశ్వర రెడ్డి, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్‌లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గోవిందా ధామంకు భూమి పూజ

తిరుపతి, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 08 : చంద్రగిరి మండలంలో నూతనంగా నిర్మించబోయే గోవిందా ధామంకు భూమి పూజ చేసిన జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ మరియు చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ఉన్నత ఉద్యోగులు, అధికారులు, పెద్ద ఎత్తున గ్రామీణ ప్రజలు, పాల్గొన్నారు.

కర్నూల్ జిల్లా అభివృద్ధి సమీక్ష మండలి సమావేశం

- మంత్రి నిమ్మల రామానాయుడు

కర్నూలు పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 8 : కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో జిల్లా అభివృద్ధి సమీక్షా మండలి సమావేశం నిర్వహిస్తున్న జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. సమీక్షలో పాల్గొన్న రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్‌లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సేవల పనితీరు మెరుగు పరుచుకోవాలి : డాక్టర్ సుజాత

పెళ్లకూరు :పెన్ పవర్ ప్రతినిధి, ఏప్రిల్ 8 : తిరుపతి జిల్లా పెళ్లకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో పనిచేస్తున్న ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు అందించే ఆరోగ్య సేవల పనితీరు మెరుగుపరచుకోవాలని వైద్యాధికారి సుజాత సూచనతో కూడిన హెచ్చరిక చేశారు. మంగళవారం పెళ్లకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలవారీ నిర్వహించే ఆశా డే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, వారికిపలు సూచనలు చేశారు. ప్రధానంగా మనం ప్రజలకు అందించే హెల్త్ పారామీటర్స్ పర్సంటేజీ తక్కువ స్థాయిలోకి ఉండకుండా, అందరూ చేస్తున్న ఆరోగ్య సేవలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలనివెల్లడించారు.అదేవిధంగా మాతా శిశు సంరక్షణ సేవల విషయంలో ప్రభుత్వం ప్రధాన దృష్టి పెడుతుందని, ఏ ఆరోగ్య కార్యకర్త అయిన వారి పనితీరులో లోపం కనిపిస్తే అధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ముందుగానే హెచ్చరించారు. పిహెచ్‌సిలో పనిచేసే సిబ్బందితోపాటు, క్షేత్రస్థాయిలో పనిచేసే ఆరోగ్య సిబ్బంది కూడా పని వేళలు పాటిస్తూ, యూనిఫామ్ ధరించి పని చేయాలని, నిర్లక్ష్యం వహించి అలసత్వంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని తెలియజేశారు. రెండవ శనివారం, సెలవు దినమైన సచివాలయ ఏఎన్ఎంలు, విధిగా వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆశా కార్యకర్తలకు "మాత శిశు సంరక్షణ" అనే అంశంపై ప్రతిభ పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, సిహెచ్ఓ శివ రెడ్డి, పీహెచ్ఎన్ విజయలక్ష్మి, హెచ్‌విరూత్ వినయ, ఎంఎల్‌హెచ్‌పి, ఏఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్, ల్యాబ్ టెక్నీషియన్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

క్విస్ ఫ్యాకల్టీ దాయనేని ప్రవీణకు డాక్టరేట్

కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 08 : ఒంగోలు క్విస్ కళాశాల సీఎస్ ఈ డిపార్ట్ మెంట్ కి చెందిన దాయనేని ప్రవీణ డాక్టరేట్ అందుకున్నారు. చెన్నైలోని భారత్ విశ్వ విద్యాలయం నుంచి ఆమె డాక్టరేట్ పొందారు. డేటా సైన్స్ ఎనాలసిస్ యూజింగ్ డీప్ లెర్నింగ్ టెక్నిక్స్ ఇన్ మైనింగ్ బయలాజికల్ డేటా అంశంలో ఆమె పరిశోధన చేశారు. భారత్ యూనివర్సిటీ సీఎస్ ఈ డిపార్ట్ మెంట్ కి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ శివరామన్ గైడెన్స్ లో రిసెర్చ్ చేసిన ప్రవీణ పీహెచ్ డీ పట్టా పొందారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణను విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీ గాయత్రి అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, ఐక్యూఏసీ హెడ్ డాక్టర్ ప్రశాంత్ పాల్గొన్నారు.

ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు

- ప్రజా అవసరాల మేరకు కృషి చేయండి - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 08 : ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామీణ యోజన క్రింద ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి చేసేందుకు 19 గ్రామాలు ఎంపిక చేశామని అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గ్రామ సర్పంచులు, ఎంపిడిఓలను సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామీణ యోజన పథకంపై గ్రామాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డిప్యూటీ సిఈఓ సుబ్బారెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, జిల్లా అధికారులు, గ్రామ సర్పంచులు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామీణ యోజన క్రింద ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళికల రూపొందించాలని సంబంధిత అధికారులు, సర్పంచ్ లను ఆదేశించారు. ఈ కార్యక్రమం క్రింద ఎంపిక చేసిన 19 గ్రామాల్లో అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. గతంలో సంసద్ ఆదర్శ్ గ్రామీణ యోజన క్రింద గ్రామాలను అభివృద్ధి చేసేందుకు సంబంధిత పార్లమెంటు సభ్యులు వారి పదవి కాలంలో ఒక్కొక్క గ్రామాన్ని తీసుకొని అభివృద్ధి చేసేవారన్నారు. ఇందుకు అనుబంధంగా ఈ పథకాన్ని ఇంకా ప్రధానంగా ఎస్సీ జనాభా ఎక్కువగా ఉన్న గ్రామాలను గుర్తించి వారిని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. చాగలమర్రి మండలంలోని మద్దూరు, పెద్దబోదనం, పాణ్యం మండలంలోని చెందిన గోనవరం, కొండజూటూరు, జూపాడుబంగ్లా మండలంలోని పి.గణపురం, నంద్యాల మండలంలోని రాయమల్పురం, రుద్రవరం మండలంలోని పెద్దకంబులూరు, వెలుగోడు మండలంలోని అదుల్లపురం, గోస్పాడు మండలంలోని సంబవరం, పసురపాడు, బేతంచెర్ల మండలంలోని గొల్లగుట్ట, కోవెలకుంట్ల మండలంలోని సౌదరిదిన్నె, మహానంది మండలంలోని తమ్మడపల్లి, మసీదుపురం, పాములపాడు మండలంలోని వేంపెంట, మిడ్తూరు మండలంలోని అలగనూరు, చెరుకుచెర్ల, ఆత్మకూరు మండలంలోని వడ్లరామపురం, ఆళ్లగడ్డ మండలంలోని పాతకందూర్ గ్రామాలను ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామీణ యోజన క్రింద ఎంపిక చేసి అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి సంవత్సరం గ్రామాల అభివృద్ధి కోసం 20 లక్షలు మంజూరు చేయడంతో పాటు అదనంగా అడ్మిన్ కాస్ట్ పరంగా లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అందుకు గ్రామ సర్పంచులు, ఎంపిడిఓలు గ్రామాలను ఆదర్శ గ్రామంగా తీర్చాడద్దానికి ఎక్కువ శాతం సిసి రోడ్లు, బిటి రోడ్లకే ఎక్కువ శాతం ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గ్రామాల్లో పదవ తరగతి, ఐటిఐ, డిప్లొమా చదివిన వారు ఎంతో మంది ఉన్నాయని వారిలో నైపుణ్యాన్ని అభివృద్ధి చేయడానికి స్కిల్ సెంటర్ ఏర్పాటు చేయవచ్చన్నారు. సోలార్ ఫలకల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసి ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు నుండి నీరు తీసుకోవచ్చు అని, గ్రామాల్లో చాలా వరకు స్మశాన వాటికలో అభివృద్ధి చేసి వీధి దీపాలు, స్నానపు గదులు, పూల మొక్కల పెంచొచ్చన్నారు. గ్రామాల్లో అందరీ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ పరంగా గ్రామ పంచాయతీ ఒక డ్రోన్ కొనుగోలు చేసి ఉపాధి పొందవచ్చు లాంటి అంశాల ద్వారా గ్రామ అభివృద్ధి ప్లాన్ తయారు చేసేలా ఉండాలని జిల్లా కలెక్టర్ గ్రామ సర్పంచులకు, ఎంపిడిఓలకు సూచించారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను గుర్తెరిగి భవిష్యత్తులో ఉపయోగపడేలా చూడాలన్నారు.

గ్రామాల్లో టాయిలెట్స్ లేక ఇబ్బంది పడే వారి కోసం కమ్యూనిటీ టాయిలెట్స్ ఏర్పాటు చేయవచ్చన్నారు. గ్రామ ఖర్చును తగ్గించు గ్రామ ఆదాయాన్ని పెంచుకునే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. సిసి రోడ్లు ఉపాధి హామీ పనుల ద్వారా ఇంకా ఐదు వందల కోట్లకు అనుమతులు ఇవ్వడానికి కలెక్టర్ కు అవకాశం ఉంటుందని అందుకు సిసి రోడ్లు, బిటి రోడ్లు కాకుండా గ్రామాల అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ గ్రామ సర్పంచులు, ఎంపిడిఓలను ఆదేశించారు. గ్రామాలను మోడల్ సోలార్ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు సర్పంచులు చర్యలు తీసుకోవాలన్నారు. రూఫ్ ఉన్న ప్రతి ఇంటి పైన సోలార్ ఫలకల ఏర్పాటు చేయాలన్నారు. అందుకు కేంద్ర ప్రభుత్వం ఒక కిలో వాట్ కు 30 వేలు, రెండు కిలో వాట్ లకు 60 వేలు, మూడు కిలో వాట్ యూనిట్లకు 78 వేల రూపాయల వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైపు నుండి కూడా బిసిలకు 20వేల రూపాయలు సబ్సిడీ ఇచ్చే సదుపాయం ఉందన్నారు. మిగిలిన మొత్తానికి బ్యాంకులు రుణం కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒక కిలో వాట్ సోలార్ ఫలకల ఏర్పాటు ద్వారా రోజుకు 4 యూనిట్ల, 2 కిలో వాట్ల సోలార్ ఫలకల ద్వారా రోజుకు 8 యూనిట్లు, 3 కిలో వాట్ల సోలార్ ఫలకల ద్వారా రోజుకు 12 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంటుందన్నారు. అందుకు గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు, జెడ్పీటీసీ, పంచాయతీ సెక్రటరీ ఇళ్లపై ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా గ్రామాల్లో పాడి పశువులు ఎక్కువగా ఉంటాయి కాబట్టి బయో గ్యాస్ ప్లాంటు ఏర్పాటు చేసి వాటి ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం ఉంటుందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గ్రామ సర్పంచులకు వివరించారు.

ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన మంత్రి అనగాని సత్యప్రసాద్



తిరుపతి పెన్ పవర్ ఏప్రిల్ 8 : తిరుపతి కలెక్టరేట్‌లో ప్రజల నుండి జిల్లా ఇంఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అనగానితో పాటు పాల్గొన్న జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీమతి మౌర్య,ఎంఎల్ఏలు బొజ్జల సుధీర్ రెడ్డి, నెలవల విజయశ్రీ, పులివర్తి నాని, శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు. భూ సంబంధ అంశాలతోపాటు అన్ని రకాల సమస్యలపై అర్జీలు స్వీకరించిన మంత్రి అనగాని సత్యప్రసాద్, అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ అక్కడికక్కడే సమస్యలను మంత్రి అనగాని సత్యప్రసాద్ పరిష్కరించారు.

ముగిసిన రాష్ట్ర పోస్టల్ మహా సభలు

15 మందితో నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్ష,కార్యదర్శులుగా విద్యా సాగర్, మురళి

శ్రీకాళహస్తి/పెన్ పవర్/ఏప్రిల్ 8 : శ్రీకాళహస్తి వేదికగా గత మూడు రోజులుగా జరిగిన అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం పోస్టుమేన్, ఎమ్.టి.ఎస్ రాష్ట్ర శాఖ మహాసభలు మంగళవారంతో విజయవంతంగా ముగిశాయి. మహా సభల సందర్భంగా తపాలా శాఖను కార్పొరేటీకరణ చేసేందుకు మోడీ చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టడానికి రాష్ట్రంలో ఉన్న తపాలా ఉద్యోగులంతా సిద్ధంగా ఉండాలని వక్తలు పిలుపునిచ్చారు. మే నెలలో జరగనున్న నిరవధిక సమ్మెను సైతం విజయవంతం చేయడానికి సిద్ధంగుండాలని సంఘం జాతీయ కార్యదర్శి ఆర్.పి.సారంగ్ కోరారు. పోస్టుమేన్‌లను తపాలా శాఖ నుండి దూరంగా ఉంచేందుకు ఐడీసిల ఏర్పాటు పేరుతో జరుగుతున్న కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పోస్టుమేన్, ఎమ్.టి.ఎస్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించి తీర్మానాలు చేశారు. చివరిగా రాబోయే రెండేళ్ల కాలానికి 15 మందితో కూడిన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం పోస్టుమేన్ అండ్ ఎమ్.టి.ఎస్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా సిహెచ్. విద్యాసాగర్, కె.మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుంచి 300 మంది ఉద్యోగులు డెలిగేట్‌లుగా, పరిశీలకులుగా పాల్గొన్నారు.

పార్టీలోని ప్రతి కార్యకర్త భవిష్యత్‌లో

నాయకుడిగా ఎదగాల్సిన అవసరం

- ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

ధర్మవరం, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 08 : ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) క్రియాశీలక సభ్యుల సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో సమావేశమై వారి సేవను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ అభివృద్ధిలో కీలకంగా పనిచేస్తున్న ప్రతి ఒక్క నాయకుడికి కార్యకర్తకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నాయకులకు, కార్యకర్తలకు గుర్తింపు లభించేది ఒక్క బీజేపీలోనే. దానికి నేనే ప్రత్యక్ష ఉదాహరణ. ఒక సామాన్య కార్యకర్తగా నా రాజకీయ ప్రస్థానం ప్రారంభమై, ఈ స్థాయికి వచ్చాను. ఇది పార్టీ నాయకత్వం అందించిన ప్రోత్సాహం ఫలితం, అని అన్నారు. పార్టీలోని ప్రతి కార్యకర్త భవిష్యత్‌లో నాయకుడిగా ఎదగాల్సిన అవసరం ఉందని, అది పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రజలకు చేరవేయడంలో కార్యకర్తలు ప్రముఖ పాత్ర పోషించాలన్నారు. పార్టీ, ప్రజలు, ప్రభుత్వం మధ్య వారధులుగా కార్యకర్తలు పనిచేయాలి. సమర్థవంతమైన ప్రచారం ద్వారా ప్రభుత్వ పథకాలను జనానికి చేరవేయాలి. చిత్తశుద్ధితో సేవ చేయాలనే మనోభావంతో ముందుకు సాగితేనే నూతన నాయకత్వం ఎదుగుతుంది. కూటమి పార్టీలతో సమన్వయం చేసుకుంటూ బీజేపీ లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలి, అని మంత్రి గారు సూచించారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, అనంతపురం మాజీ అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాస్, ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖ, రూరల్ అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబ్లేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అంబటి అరుణ శ్రీ, అంబటి సతీష్, రమణమూర్తి, బిజెపి నాయకులు నారాయణస్వామి, శ్యామ్ రావు, దోలా రాజా రెడ్డి, ఎర్రజోడు లోకేష్, మైనార్టీ నాయకులు నబి రసూల్, కృష్ణాపురం జమీర్, బిల్లే శ్రీనివాసులు, పోతుకుంట రాజు, కంచుపు నారప్ప, వీరనారప్ప, తాడిమర్రి మండల అధ్యక్షులు దేవర రాము, శంకర్ చంద్ర, వన్నూర్ రెడ్డి, చంద్రమౌళి, బిజెపి మహిళా నాయకురాలు కంచం లీలావతి, శారదమ్మ, రాధమ్మ, నాగరత్నమ్మ, మహిళా కార్యకర్తలు కార్యకర్తలు పాల్గొన్నారు.

విడపనకల్లులో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

అనంతపురం పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 8 : ఉరవకొండ నియోజకవర్గంలోని విడపనకల్లు మండల కేంద్రంలో ఉన్న తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి గౌరవ రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రశేఖర్, డిఆర్ఓ ఏ.మాలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి, ఆర్డీఓ ఎస్ఆర్బిఐ శ్రీనివాస్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పేస్వామి, జిల్లా పరిషత్ సిఈఓ రామచంద్రారెడ్డి, డిఎల్డిఓ విజయలక్ష్మి, సిపిఓ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, ఎల్డిఎం నర్సింగరావు, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, సర్వే ఎడి రూప్లనాయక్, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, డిపిఓ నాగరాజునాయుడు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఎంపిడిఓ షకీలాబేగం, ఇంచార్జి తహసీల్దార్ చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడమే

కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం : మంత్రి సత్య కుమార్ యాదవ్

తాడిమర్రి పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 8 : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గొప్ప ఆలోచనలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కూటమిలోని నాయకులతో కలిసి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నాం – ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్. రాష్ట్ర ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలను అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్యాదవ్ గారు పేర్కొన్నారు. మంగళవారం ధర్మవరం నియోజకవర్గం తాడిమర్రి మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గొప్ప ఆలోచనలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, గత ప్రభుత్వ తప్పుడు ఆర్థిక విధానాల వల్ల ఏర్పడిన అప్పులను క్రమంగా తగ్గించుకుంటూ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ముందుకెళ్తున్నామని తెలిపారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సమయంలో వైద్య శాఖపై రూ. వెయ్యి కోట్లకు పైగా అప్పులు ఉన్నాయని తెలిపారు. గత ఏడాది నవంబర్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను ప్రారంభించామని పేర్కొన్నారు. ప్రజలు తమ ఆరోగ్య సమస్యలను వైద్య సిబ్బందికి నిర్భయంగా తెలియజేయాలని, ప్రభుత్వం వారి కోసం నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందిస్తోందని వివరించారు. నియోజకవర్గ అభివృద్ధికి కూటమిలోని నాయకులతో కలిసి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు.

పెన్షనర్ల ఆరాధ్యుడు డిఎస్ నకారా జయంతి వేడుకలు

గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 8 : పెన్షనర్ల ఆరాధ్యుడు డిఎస్ నకారా గారి 111వ జయంతిసందర్భముగా విశ్రాంత ఉద్యోగ సంఘం కార్యాలయము మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జి రవీంద్రనాథ రెడ్డి ఆధ్వర్యంలో నకార విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు . జి రవీంద్రనాథ రెడ్డి మాట్లాడుతూ , నకార 8.4.1914 న జన్మించ్చారని . పెన్షనర్ల కొరకు సుప్రీంకోర్టులో 16 సంవత్సరములు నిరంతర పోరాటం జరిపి విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ల అర్హత కలిగించిన మహా మనిషి యని పేర్కొన్నారు. ఆయన చలువ వల్లే నేడు మనమంతా పెన్షన్ పొందగలుగుతున్నామనన్నారు. నాటి ఆయన కృషి, పోరాటం ఫలితంగానే ఎందరో విశ్రాంత ఉద్యోగుల సుఖ జీవితాన్ని గడుపుతున్నారని పేర్కొన్నారు.

పేదవాని ఆకలి దప్పికలు తీర్చడం అందరి బాధ్యత

ఆర్ సి ఇన్ చార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ ఏఫ్రియల్ 8 : సమాజంలో జీవిస్తున్నా అన్నార్తుల ,అభాగ్యుల ఆకలి దప్పికలు తీర్చడం అందరి బాధ్యత అని, మన జీవన ప్రయాణంలో మనతొటివారికి మానవతదృక్పథంతో ఆదుకోవాలని ప్రభుత్వహైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కే,రమదేవి అన్నారు.మంగళవారం స్థానిక సన్ జో మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో అన్నధాన కార్యక్రమం నిర్వహించారు. అన్నపూర్ణాదేవిగా, త్రి శక్తి స్వరూపిణిగా, అనసూయమాతగా అవతరించిన జిల్లెల్ల మూడి మాతృశ్రీ పాఠశాల కళాశాల పూర్వ విద్యార్థిని అయిన కే రమాదేవి ఆశ్రమాన్ని సందర్శించి దివ్యాంగులతో ముచ్చటించారు. పేదవాని ఆకలిని తీర్చడంలో అందరు కృషి చేయాలని,వివిధ ఆడంభర కార్యక్రమాలకు,పుట్టినరోజుల ఫంక్షన్లకు పెట్టే దుబార ఖర్చులు మానుకుని పేదలకోసం పాటుపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ పెద్దలు, జూనియర్ అసిస్టెంట్ బి.చిరంజీవి శ్రీరాం, కంప్యూటర్ మాష్టారు జెఫన్యా, డేటా ఆపరేటర్ దేవిడ్ రాజు మొదలగువారు పాల్గొన్నారు.

75 లక్షల రూపాయల ఎంపీ నిధులతో విశ్రాంతి ధామ ఏర్పాటుకు కృషి

పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ

అనంతపురం, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 08 : అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో (జిజిహెచ్) లో ఆర్ఓ ప్లాంట్, తల్లిపాల నిధి కేంద్రాన్ని, ధన్వంతరి సమావేశ మందిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం & వైద్య విద్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ తో కలిసి పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం & వైద్య విద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో (జిజిహెచ్) అభివృద్ధికి చేయూతనిచ్చిన దాతలకు అభినందనలు తెలిపారు. అలాగే అనంతపురం సర్వజన ఆసుపత్రి నందు పేద వర్గాల నుంచి వస్తున్న రోగులకునాణ్యమైన వైద్యసేవలు అందిస్తున్నందుకు సర్వజన ఆసుపత్రి వైద్య సిబ్బంది అందరికీ అభినందనలు తెలియజేస్తూ మరింత మెరుగైన సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది కృషి చేయాలని తెలియజేశారు. రాయలసీమ ప్రాంతంలో కర్నూలు ఆసుపత్రి తరువాత అత్యధిక రోగులు వచ్చే లోడున్న ఆసుపత్రి అనంతపురం ప్రాంతమని సగటున 2 154 ప్రతిరోజు ఓపి వస్తుందని, గత మే నెల నుండి 2009 సర్జరీలు జరిగాయని, దాదాపు 1200 స్టెంట్లు ఏంజెయోలు చేశారని ఇలా జిజిహెచ్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని, ప్రజలకు సురక్షమైన నీరు అందించడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని ఇచ్చే ఉద్దేశంతో జిజిహెచ్ లో సప్తగిరి సప్తగిర్ క్యాంఫోర్ ఆధ్వర్యంలో ఆర్ఓఆర్ ప్లాంటును ఏర్పాటు చేయడం జరిగిందని, తర్వాత అత్యంత ప్రాధాన్యం కలిగినటువంటి తల్లిపాల నిధి కేంద్రం రాయలసీమలో తిరుపతి తర్వాత అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేసిన దాతలు తాడిపత్రి అర్జస్ స్టీల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో దాదాపు 40 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన యజమాన్యాలకు, అనంతపురం పార్లమెంటు సభ్యులకు దాతలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

అనేక ప్రాంతాల నుండి జిజిహెచ్ ఆసుపత్రికి వస్తున్న ప్రజలు, రోగులు, వారి సహాయకులకు సంబంధించి వసతి ఏర్పాట్లు చేయుటకు తొందరలో భూమి పూజ నిర్వహించి వాటిని పూర్తి చేయుటకు చర్యలు తీసుకునేందుకు గౌరవ పార్లమెంట్ సభ్యులు తగిన ఏర్పాట్లను తీసుకోవడం జరుగుతున్నదని,ఈ ప్రాంతానికి చెందిన గౌరవ పార్లమెంటు సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ గారు పార్లమెంట్ నందు ఈ ప్రాంత సమస్యలను, మరి ముఖ్యంగా వైద్య సేవలకు సంబంధించిన, సేవల గురించి అనునిత్యం పార్లమెంటులో, రాష్ట్ర ప్రభుత్వం, వద్ద ప్రస్తావించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. పార్లమెంట్ సభ్యుల నిధుల నుండి నిధులను కేటాయించి ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తున్నారని, అంతేకాకుండా తనతో మాట్లాడిన ప్రతి ఒక్క సారి జి జి హెచ్ ఆసుపత్రి సదుపాయాలు, సిబ్బంది కొరత, చేయవలసిన పనుల గురించి మాట్లాడటం జరుగుతున్నదని దీనిని బట్టి చూస్తే వారికి ప్రభుత్వ ఆసుపత్రి ల పై ప్రత్యేక దృష్టి పెట్టి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు దాతలను సంప్రదించి,ఒప్పించి ఇటువంటి మౌలిక సదుపాయాలు ఇతరత్రా సేవలను అందించే కార్యక్రమాలను చేపడుతున్నారని తెలిపారు.

జి జి హెచ్ నందు గతంలో చాలా సమస్యలు ఉండేవని వాటికి అధిగమించేందుకు ప్రజలకు ఐ వి ఆర్ ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజా అభిప్రాయ సేకరణ నిర్వహించి గడచిన నాలుగు నెలల లో చాలా మార్పులు తీసుకొని వచ్చరని ఈ దిశగా ముఖ్యమంత్రి అనేక చర్యలు సమీక్షలు నిర్వహించి వైద్య శాఖపై ప్రత్యేకమైన చొరవ చూపి అనేక దిశ నిద్దేశాలు చేశారని వాటికనుగుణంగా ప్రస్తుతం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. తద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు ఈ ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. పారిశుద్ధ్యం సంబంధించి కొత్త ఏజెన్సీలకు తొందరలో టెండర్ల ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతున్నదని , అంతవరకు పాత ఏజెన్సీల తో పరిశుద్ధ కార్యక్రమం సక్రమంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు.అలాగే ప్రభుత్వ ఆసుపత్రులలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజు దాదాపు 1,70,000 మంది రోగులు వస్తున్నారని, ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లకుండా వారికి ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించి ప్రభుత్వ ఆసుపత్రుల వైపు ప్రజల దృష్టి మార్చే విధంగా చూడాలని ఆ విధంగా డాక్టర్లు, సిబ్బంది కృషి చేయాలని తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగులను చిరునవ్వుతో ఆహ్వానించి, పలకరించి తర్వాత వారు బయటకు వెళ్లేటప్పుడు కూడా అదే చిరునవ్వుతో ఉండేలా రోగులతో మెదగాలని డాక్టర్లు మరియు సిబ్బంది రోగులను పట్ల స్నేహపూర్వక సంబంధాలతో కొనసాగాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైద్య శాఖలో ఉన్నటువంటి ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, సూపర్ స్పెషలిస్టులు తదితర సిబ్బంది దాదాపు 59 శాతం కొరత ఉంటే ఈ ప్రభుత్వం వచ్చి నోటిఫికేషన్ జారీ చేసి కొత్త నియామకాలు చేపట్టడం, అలాగే కొంతమందికి పదోన్నతులు కల్పించి , వారి ఖాళీ అయిన స్థానాలలో కొత్త నియామకాలు చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు.

ఈ విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని ఇంకా రాబోయే రోజుల్లో వైద్య శాఖను వైద్య సేవలను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. తల్లిపాల విశిష్టతను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని, తల్లిపాలు తీసుకోవడం వలన పిల్లల బరువులో సమతుల్యత ఉంటుందని, కొన్ని అనారోగ్య సమస్యల బారినపడకుండా నివారించవచ్చునని తల్లిపాల వలన తల్లి బిడ్డ బాంధవ్యం మరింత మెరుగుపడుతుందని , తల్లి పాలు ఇచ్చుట వలన తల్లికి రొమ్ము క్యాన్సర్, సర్వేకల్ క్యాన్సర్ బారిన పడకుండా ఉంటారని తెలిపారు.అలాగే తల్లిపాలు బిడ్డలకు ఎంతో ఉపయోగకరమో, అలాగే తల్లికి రొమ్ము క్యాన్సర్ బారిన పడకుండా చూడటం, తల్లిపాలు తాగడం వల్ల చిన్న పిల్లలు అనారోగ్య భార్యను పడకుండా చూడటం తదితర అంశాలు, ఉపయోగాలకు సంబంధించి ప్రజలలో అవగాహన కల్పించే దిశగా వైద్య సిబ్బంది పనిచేయాలని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రులకే వెళ్లాలని ప్రజలలో మంచి భావన కలిగించే విధంగా పనిచేయాలని తెలిపారు. పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. రాయలసీమలో కర్నూలు తర్వాత అత్యంత రోగులు వచ్చే ఆసుపత్రి అనంతపురం ఆసుపత్రి అని తెలిపారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో (జిజిహెచ్) నందు జిల్లాలోని పేద నిరుపేద కుటుంబాలకు చెందిన వారు కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లలేక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జిజిహెచ్) కి వస్తుంటారని వారికి మెరుగైన సేవలు అందించే దిశగా ఈ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. ఈ ఆసుపత్రి ప్రాంగణాన్ని, మౌలిక వసతులను, సదుపాయాలను ఏర్పాటు చేసుకునేందుకు అవసరం ఉందని, ఆసుపత్రి అభివృద్ధికి చాలామంది దాతలు కూడా ముందుకు వస్తున్నారని , అలాగే ఈ ఆసుపత్రి అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులనుండి దాదాపు మూడు కోట్ల నిధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని, అలాగే ఈ ఆసుపత్రి అభివృద్ధికి ఎన్ని రకాల అవకాశాలు ఉంటే అన్ని రకాల అవకాశాలను అందిపుచ్చుకొని ఆసుపత్రి అభివృద్ధికి మనమంతా కలిసి కృషి చేయాలని అన్నారు. గౌరవ ప్రధానమంత్రి ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో నిధులు మంజూరు చేస్తున్నారని, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి గారు ఈ ఉమ్మడి అనంతపురం జిల్లా చెందిన వారు కావడం ఈ ఆసుపత్రి పై ప్రత్యేక శ్రద్ధ చూపి అభివృద్ధి వైపు నడిచేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. అతి త్వరలో రోగుల సహాయకులుగా వస్తున్న వారికి 75 లక్షల రూపాయల నిధులతో విశ్రాంతి ధామ ను ఎంపీ నిధుల నుండి ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. కార్పొరేట్ హాస్పిటల్‌కు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులను తయారుచేయాలని అన్నారు. అనంతపురం నందు ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అన్ని విభాగాల ఉన్నాయని, ఈ ఆసుపత్రి కి సంబంధించి పబ్లిసిటీ ఇచ్చి అక్కడ కూడా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని సూపర్ స్పెషాలిటీ అధికారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, జిజిహెచ్ సూపరిండెంట్ వెంకటేశ్వరరావు, అడిషనల్ డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ జి రఘునందన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మల్లికార్జున రెడ్డి, డి సి హెచ్ ఎస్ పాల్ రవికుమార్, డిఎంహెచ్ఓ ఈబి దేవి, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ మాణిక్యాలరావు, ప్రొఫెసర్లు, ఆర్ ఎం ఓ హేమలత, డాక్టర్లు,వైద్య సిబ్బంది, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.